-అతిగా సేవిస్తే అనారోగ్యం పాలు -నగరంలో పెరుగుతున్న బీరు అమ్మకాలు -వేసవి దృష్ట్యా మందుబాబులను హెచ్చరిస్తున్న డాక్టర్లు

హైదరాబాద్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:

మద్యం ప్రియులకు బీరంటే చాలా మక్కువ. ఏమై నా బ్రాందీ విస్కీ తాగుతున్నామా బీరేకదా అని చాలా మంది సమర్థించుకుంటారు. కానీ బీరులోనూ ఆల్క మాల్ ఉటుంది. 650 మి.లీ బీరులో 5శాతం నుండి 7.5శాతం ఆల్కాహాల్ ఉంటుంది. కొంత మంది అయితే బీరుతాగితేనే ఏం కాదనే భావనతో పోటీపడీ మరి సీసాల మీద సీసాలు లాగిస్తుంటారు. కానీ తాగినఅలా నిత్యం బీర్లు సేవించడం వల్ల ఒంట్లో చేరిన కొవ్వు పాట్టలో నిల్వ ఉంటుంది. ఫలితంగా స్థూలకాయం వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా కడుపు చల్లధ నం కోసం బీరు తాగితే బేజారవుతారంటున్నారు.

అధికంగా తాగితే అనారోగ్యమే...

మద్యం ప్రియులు క్రమం తప్పకుండా బీరు సేవిస్తే అనారోగ్యాల భారిన పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో..బీరులో ఉండే ఆల్కాహాల్ అధికమైతే కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం, మొద్దుబారిపోవడం వంటివి జరుగుతా యి. దీని ప్రభావం మెదడుపై పడటం వల్ల ఆలోచన శక్తితగ్గిపోతుంది. కొన్ని సార్లు మెద డులో రక్త స్రావం జరిగే ప్రమాదం సైతం ఉం టుంది. బీర్ల మూలానా ఎక్కువ సార్లు మూత్రా నికి వెళ్లవలసి వస్తుంది. దీనివల్ల శరీరంలోని సోడియం,పొటాషియం బయటికి పోతాయి. ఫలితంగా తీవ్రమై హైడ్రెషన్‌కు దారితీసే ప్రమా దం ఉంటుంది. రోజుకు 90మి.లీ కంటే ఎక్కువ గా ఆల్కాహాల్ తీసుకుంటే కాలేయంపై నేరుగా ప్రభావం చూపుతుందని వైద్యులు పేర్కొన్నారు.

రోజురోజుకు పెరుగుతున అమ్మకాలు..

వేసవి కాలం దృష్ట్యా చల్లధనాన్ని కోరుకునే మ ద్యం ప్రియులు బీర్లపై ఎక్కువగా మక్కువగా చూపుతున్నారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా తెగతాగేస్తున్నారు. ప్రధానంగా యువత బీర్లవైపే మొగ్గుచూపుతున్నారనడంలో అతిశయోక్తిలేదు. సాధారణ రోజుల్లో ఒక్కో మద్యం దుకాణం 20 పెట్టెలు అమ్మడం గగణమని కానీ, వేసవి దృష్ట్యా ఒక్కో మద్యం దుకాణంలో 45కు పైగా అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. దీన్ని బట్టి బీర్లు ఏవిధంగా తాగుతున్నారో అర్థమౌతుం ది. అతిగా బీరు సేవిస్తే లివర్ చెడిపోయే ప్రమా దం ఉంటుందని డాక్టర్లు అభిప్రాయ పడుతు న్నారు.అయితే చాలా మంది బీరులో ఆల్కహాల్ తక్కువగా ఉంటుదనుకుంటారు.కానీ అది చాలా పొరపాటు.బీరులో ఆల్కహాల్ వర్స్ంటేజీ తక్కువగా ఉన్నా..సమస్య తలెత్తడం ఖాయం. అలాగే బీరు మూలానా బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ పడుతుంది.చేతులు వనకడం,రక్తహీనతకు గురికావడం వంటివి చోటుచేసుకుంటాయి. వేసవిలో మద్యానికి దూరంగా ఉంటేనే మంచి దని డాక్టర్లు అభిప్రాయపడుతూన్నారు.

హైదరాబాద్ వార్త

కొనసాగుతున్న పెట్రోల్,డీజిల్ కొరత

-కొన్ని బంకుల్లోనే నిల్వలు -బంకుల ముందు బారులుతీరిన వాహనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త

నగరంలో పెట్రోల్, డీజిల్ కష్టాలు కొనసా గుతున్నాయి. స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో వాహనదారులు బారులు తీరారు.గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే,నగరంలో కొన్ని రోజులుగా సీఎన్జీ, ఎల్పీజీ కొరత ఉంది. క్యాబ్లు, ఆటోల లైన్లు భారీగా దర్శనమిస్తు న్నాయి. దీనికి తోడు మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ సైతం దొరకడం లేదు. కొన్ని పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శన మిస్తున్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యత ఉండగా, కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ కొరత ప్రజ లను ఇబ్బందులకు గురిచేస్తోంది. రాత్రి నుంచి అనేక పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటు లో లేకపోవడంతో బంకులు మూసివేశారు. దీం తో ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నా రు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఇంధ నం లభించడంతో ఆ బంకుల వద్ద వాహన దారులు బారులు తీరుతున్నారు. క్యూలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇం ధన సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించా లని వాహనదారులు కోరుతున్నారు. మరోవైపు.. జనాలు పానిక్ అవుతున్న తరుణంలో అధికా రులు కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో పెట్రో ల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహ లకు గురికావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజి ల్ మొత్తం 24,000 కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్‌ను బంకుల ద్వారా వాహనదారులకు అందిస్తున్నట్లు తెలిపారు.

అక్రమ, కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ ప్రియాంక ఆల..

అక్రమ, కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పెట్రోల్, డీజిల్ నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించి నివేదికలు అందించాలని అధికారుల

ను ఆదేవించారు. సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేయాలని, ప్రజలు అసత్య ప్రచారాన్ని నమ్మొ ద్దని కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎసర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ లభ్యత, నిల్వలు, అలాగే సరఫరా పరిస్థితులపై జిల్లాలో ఉన్న ఏజెన్సీ నిర్వాహకులు, డిస్ట్రి బ్యూటర్లతో ఆమె సమీక్షించారు. జిల్లాలో 3 రోజులలో ఎంత స్టాకు రావాలి వివరాలు అందిం చాలని అలాగే వాహనదారుల ఇబ్బందిని దృష్టి లో ఉంచుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో పెట్రోల్ రోజుకు 8 లక్షల 61 వేల లీటర్లు కే.ఎల్ అవసరం ఉండ గా,ఒక్కరోజే సోమవారం 11 లక్షల లీటర్ల సరఫ రా అయినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. అలాగే డీజిల్ నాలుగు లక్షల 63 వేల లీటర్లు సరఫరా ఉండగా 6 లక్షల 50వేల డీజిల్ ను వాహనదారులు వినియోగించారని వివరించా రు. జిల్లాలో కొంత మేరకు కొరత ఏర్పడటంతో సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేప ట్టి నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చర్లపల్లి, ఘట్కేసర్ టెర్మినల్ నిర్వాహకులతో మాట్లాడి జిల్లాలో పెట్రోల్ డీజిల్ ఎక్కువగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు అక్రమ, కృత్రిమ కొరత సృ ష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. జిల్లాలో 185 పెట్రోల్ డీజిల్ బంకులు, 69 ఎల్పిజి ఆలాగే 55 ఆటో ఎల్పీజీ బంకులు ఉన్నా యని వివరించారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో బుకింగ్ మరియు రీఫిల్లింగ్ నిబంధ నలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించా రు. రెండు సిలిండర్ల కనెక్షన్ కలిగిన వినియోగ దారులు డబుల్ బుకింగ్స్ పరిశీలన చేయాలని ఒక్క సిలిండర్ కనెక్షన్ ఉన్న కుటుంబాలకు ప్రాధాన్యతనిస్తూ, అందరికీ కనీస అవసరమైన ఒక సిలిండర్ అందిన తర్వాతే రెండో సిలిండర్ కేటాయింపులు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో డేటా ఆధారంగా బుకింగ్‌లను ఎప్పటి కప్పుడు పరిశీలించి అనవసర బుకింగ్స్ అలాగే దుర్వినియోగాన్ని నిరోధించేందుకు చర్యలు తీసు కోవాలని ఆయిల్ కంపెనీలు, ఎల్పీజీ ఏజెన్సీలకు సూచించారు. సివిల్ సప్లైస్ శాఖ, పోలీస్ అలాగే రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి నిల్వలు , బ్లాక్ మా ర్కెటింగ్, అధిక ధరలకు విక్రయాలు వంటి అక్రమాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా శాంతి ని భంగం కలిగించడం లేదా అక్రమ కార్యకలా పాలకు పాల్పడడం వంటి అంశాలపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమా వేశంలో చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ రాజిరెడ్డి, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీనివాస్, సంక్షేమ అధికా రులు జి ఆశన్న, ప్రవీణ్ కుమార్, ఇలియాస్ అహ్మద్, ఆర్టీవో పురుషోత్తమరెడ్డి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, డీలర్స్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి

-ప్రభుత్వ భూముల రక్షణకు పటిష్టమైన చర్యలు -అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త:

జిల్లాలో అన్ని రెవెన్యూ విభాగాల ద్వారా ప్రజల కు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలందాలని ఆ దిశగా రెవిన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. ఈమేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా పరిచయ కార్యక్రమం చేపట్టి అనంతరం పలు విభాగాల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ కార్యకలా పాల్లో భాగంగా భూసేకరణ, భూ పరిమితి, సర్వే సెటిల్మెంట్, రికార్డులు, భూముల సంరక్షణ, ల్యాండ్ బ్యాంక్ నిర్వహణ, ఆక్రమణలు, రక్షణ భూములు, భూ మార్పిడి అంశాలపై విస్తృతంగా ఆమె సమీక్షించారు. ప్రభుత్వ భూముల సంరక్ష ణను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావి స్తూ, అన్ని ఖాళీ ప్రభుత్వ భూములకు జియో కోఆర్డినేట్ ట్యాగింగ్, పెగ్ మార్కింగ్ పద్ధతిని చేపట్టి సర్వే నిర్వహించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. తహసీల్దార్లు ఇలాంటి భూ ములపై ప్రత్యేక పర్యవేక్షణ పాటించి ఆక్రమణ లను నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

సూచించారు. కలెక్టరేట్ విభాగాల పనితీరును సమీక్షిస్తూ, టీఎస్‌బీపాస్ కింద బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా భవన అనుమతుల దరఖాస్తుల పరిశీలన ను పరిశీలించారు. ప్యారాడైస్ జంక్షన్ నుండి శామీర్‌పేట్ వరకు స్టేట్ హైవే1 పై ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పురోగతిని కూడా సమీక్షించారు. .హౌసింగ్ విభాగంలో 2బిహెచ్‌కే అలాగే ఇంది రమ్మ ఇళ్ల పథకాల పురోగతిని సమీక్షించారు. కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కింద పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, నిర్దేశి త గడువులలో వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, ఆదాయ ధృవపత్రం, నివాస ధృవపత్రం, కుల ధృవపత్రం, కుటుంబ సభ్యుల ధృవపత్రం వంటి విభాగాల కింద మీ సేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పెండిం గ్ స్థితిని సమీక్షించి, వాటిని త్వరితగతిన పరి ష్కరించాలని సంబంధిత తహసిల్దార్లకు సూచిం చారు. అలాగే, జన గణన 2027 కోసం స్వీయ నమోదు ప్రక్రియను అన్ని అధికారులు అలాగే సిబ్బంది పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్, హైదరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణ, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ అపర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూ పరిమితి శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవి, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మే జిస్ట్రేట్ జ్యోతి, ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లావణ్య, హైదరాబాద్ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజ యలక్ష్మి, కలెక్టరేట్ విభాగాల సూపరింటెం డెంట్లు మరియు అన్ని మండలాల తహసీల్దార్లు సమా వేశంలో పాల్గొన్నారు.

సిఎంసిలో ముమ్మరంగా 'ప్రతి రోజు ఒకవార్డు'

-రెండోరోజు అంజయ్యనగర్‌లో కమిషనర్ సృజన పర్యటన - స్థానికులతో మాటామంతి..అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

హైదరాబాద్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:

సైబరాబాద్ కమిషనర్ జి.సృజన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రతిరోజూ ఒక వార్డు" కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. ఈమేరకు మం గళవారం 2వ రోజు కూకట్‌పల్లి జోన్ మాదా పూర్ సర్కిల్ అంజయ్య నగర్ వార్డులో క్షేత్రస్థా యి తనిఖీ నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్, సర్కిల్ సిబ్బందితో కలిసి వైట్‌ఫీల్డ్ ప్రాంతాన్ని సందర్శించారు. స్థానిక పౌర సమస్యలను సమీక్షించడంతో పాటు, నివాసితులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో నేరుగా మా ట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రహదారులు, మౌలిక సదుపాయా లు,రహదారి విస్తరణ ,ఫుట్‌పాత్ అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశించారు.ట్రెండ్‌సెట్ జయభేరి సమీపంలోని బాటిల్‌నెక్ (ఇరుకు ప్రాం తం) వద్ద ఉన్న స్మశానవాటిక అభివృద్ధిని సమీక్షించారు. ఫ్లైఓవర్ కింద ఖాళీ స్థలంలో ఒక ప్రత్యేక థీమ్ ఆధారిత ప్లే ఏరియాను ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారుల నిర్వహఫుట్ పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు.వీధి వ్యాపారులు నో బిన్

అంజయ్యనగర్‌లో పర్యటిస్తున్న కమిషనర్ సృజన తదితరులు

- నో ట్రేడ్" (డస్ట్ బిన్ లేకపోతే వ్యాపారం లేదు) విధానాన్ని కచ్చితంగా పాటిస్తున్నారా అని తనిఖీ చేశారు.రవాణా, ట్రాఫిక్ చర్యలుగచ్చిబౌలి వైపు వెళ్లే రహదారి విస్తరణకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని ఈ క్రింది చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నోహాంకింగ్ జోన్లు (హారన్ కొట్టకూడదు) ఏర్పాటు చేయడం.రేసింగ్ కార్యకలాపాలను అరికట్టడం, స్కూల్ బస్సుల భద్రతను పర్యవేక్షించడం, జంక్ష న్లు మలుపుల వద్ద మెరుగుదల పనులను సమీ క్షించారు. రోడ్డు భద్రత ప్యాచ్‌వర్క్ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రమా దకర మలుపుల వద్ద బ్లైండ్ స్పాట్ మిర్రర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.వీధి దీపాలు అన్నీ సరిగ్గా వెలిగేలా మాడాలని అధికారులకు సూచించారు. .రోడ్లపై దీర్ఘకాలంగా పార్క్ చేసి ఉన్న వాహనాలను గుర్తించి, వాటిని క్లియర్ చే యాలని స్పష్టం చేశారు. పారిశుధ్యం మరియు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికింటింటికీ చెత్త సేకరణ పద్ధతిని మరియు దాని ప్రభావాన్ని సమీక్షించారు.చెత్త నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు

బతుకమ్మకుంట ముమ్మాటికి ప్రభుత్వ స్థలమే

-కుంటను కాపాడుకుంటామంటూ ఒక్కటైన రాజకీయ పార్టీలు

బతుకమ్మకుంట ముందు ఆల్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి హనుమంతరావు,చిత్రంలో డాక్టర్ గౌతంరావు,జి.ఆనంద్‌గౌడ్, కన్నె రమేష్‌యాదవ్ (బిజెపి), మోత రోహిత్,నారాయణస్వామి, లక్పతి యాదగిరిగౌడ్ (కాంగ్రెస్), మహేందర్(సిపిఎం) తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

బతుకమ్మకుంట స్థలం ముమ్మాటికి ప్రభుత్వ స్థలమేనని, ఎవ్వరి సొత్తు కాదని, సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సుందరీకరణ చేసి పునరుద్ధరించారని మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు అన్నారు. బతుకమ్మకుంటలో హైడ్రా ఆనవాళ్లను తొలగించాలని కోర్టు తీర్పు నేప థ్యంలో మంగళవారం బతుకమ్మకుంట ముందు అన్ని రాజకీయ పార్టీలు ధర్నా నిర్వహించాయి. ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత రోహిత్ అధ్యక్షతన జరిగిన నిరసన ధర్నాలో హనుమంతరావు మాట్లాడుతూ నేను నా చిన్నతనంలో ఈ స్థలంలో స్థానిక మహిళలు బతుకమ్మ ఆడేవారని, కుంటలో ఈత కొట్టేవాడిని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత హైడ్రా కమిషనర్ రంగనా థ్ ఆరు నెలల్లోనే ఒక యజ్ఞంగా సుందరీకరణ పనులు చేపట్టి బతుకమ్మకుంటను పునరుద్ధరించి మహిళలు బతుకమ్మ ఆడే విధంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. నిత్యం ఎంతోమంది పెద్దలు చిన్నారులు వ్యాయామం చేయడానికి వస్తున్నారని, కొందరు తట్టుకోలేక కొంతమంది కోర్టు చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్ ఈ విషయంలో స్పందించానని కోరారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ పాల్గొనకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ బతుకమ్మకుంట కోసం ఏ పోరాటానికైనా తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు.బతుకమ్మకుంట ప్రజలకు ఎంతో ఉపయో గమన్నారు. బిజెపి బిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ మాట్లాడు తూ ఎన్ని పోరాటాలు చేసేనా బతుకమ్మ కుంటను కాపాడుకుంటామని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు డబ్బు వ్యామోహంతో ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రాబోయే రోజుల్లో అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తారని హెచ్చరించారు. సిపిఎం మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో బతుకమ్మ కుంటను కాపాడుకుంటామని,గతంలో అంబర్‌పేట ప్రజలు బిఆర్ఎస్ నాయకుడికి బుద్ధి చెప్పినట్లు మరోసారి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్.లక్ష్మ ణ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు పి.నారాయణస్వామి, వై అమృత, కన్నె ఉమా రమేష్ యాదవ్, దిద్ది రాంబాబు, పులి జగన్,పిసిసి మాజీ కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపులూరి కృష్ణ గౌడ్,గరిగంటి రమేష్, గడ్డం శ్రీధర్ గౌడ్,కోటం అనిల్ కుమార్,శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ బిజెపి నాయకులు శ్యామ్ రావు,ఏడెల్లి అజయ్ కుమార్,ప్రశాంత్ జోష్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం గరం ..సాయంత్రం ఆకాశం మేఘా వృతం

-ఉపరితల ద్రోణి,గాలిలో విచ్ఛిన్నతలే గరిష్ట ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణం

-సాధారణం కంటే 2డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు

బేగంపేట ఏప్రిల్ 28,ప్రభాతవార్త

నగరం గరం గరం గా మారుతుంది.ఉదయం పది గంటలు కాక ముందే భానుడి కాక నగరవాసులను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. సాధా రణం కంటే రెండు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో నగర వాసులు విలవిల లాడుతున్నారు.ప్రతి ఏటా ఏప్రిల్‌లో నమో దయ్యే సాధారణ ఉష్ణోగ్రతల కంటే రెండు డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్ర తలు నమోదవుతుండటం ప్రజలను బయటకు రాకుండా చేస్తుంది. ఉదయం 10గంటలకే భానుడు సుర్రుమంటూ నిప్పులు కక్కుతుండ టంతో ఎండ వేడిమిని తాళలేక ప్రజలు నీరసపడిపోతున్నారు.ఇక సాయంత్రం నుంచి రాత్రి సమయంలో వాయువ్య దిశ నుంచి వస్తు న్న గాలుల ప్రభావంతో గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.దీంతో సాయంత్రం సమయంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 30నుంచి 40కిలోమేటర్ల వేగంతో గాలులు వీస్తూ తేలికపాటి నుంచి మోస్తారు జల్లులు కురుస్తుండటం రాత్రి సమయం లో వేడిని మరింత పెంచుతుంది.రాష్ట్ర సరిహద్దుల్లో ఉపరితల ద్రోణి ఏర్పడటం,వాయువ్య గాలుల ప్రభావంతో గరిష్ట ఉష్ణోగ్రతల పెరుగుదలకు కారణమని బేగంపేట వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.ఉత్తర తెలంగాణాలో కూడా ఉష్ణోగ్రతలు సాధార ణం కంటే రెండు,మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. హైదరాబాద్ లో సాధారణ ఉష్ణోగ్రత 39.0డిగ్రీలు నమోదు కావా ల్సి ఉండగా 41.4 రెండు డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోద వుతున్నాయి.కనిష్టం 26డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా 27.7(28) రెండు డిగ్రీలు అదనంగా నమోదైంది.రాగల 48గంటలు కూడా జంట నగరాల్లో ఇదే విధమైన పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు.

నజాంనగర్ ఫర్నీచర్ గోదాంలో అగ్నిప్రమాదం

గోదాంలో కాలి పోతున్న ఫర్నీచర్, వస్తువులు

మైలార్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త : పాతబస్తీ కిషన్‌బాగ్ నజాంనగర్‌లోని ఓ ఫర్నీచర్ గోదాంలో మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.అగ్ని మాపక కేంద్రాలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశాయి.ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.బహదూర్‌పుర పోలీసుల కథనం ప్రకారం...మహ్మద్ ఖాజా పాషా గత కొంత కాలంగా కిషన్‌బాగ్‌లోని నజాంనగర్‌లో ఉడ్స్,ఫర్నీచర్ గోదాంను నిర్వహిస్తున్నాడు.కాగా మంగళవారం మధ్యాహ్నం గోదాం నుంచి ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. ఐదు అగ్ని మాపక కంద్రాలు సంఘటన స్థలానికి చేరుకుని మంట లను ఆర్పివేశాయి.ఎటువంటి ప్రాణ నష్టం జరగ లేదు.ఎంత ఆస్తి నష్టం జరిగింది అన్న విషయం తెలియవలసి ఉంది.బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు స్పష్టమైన ఫలితాలు కనిపించేలా పనిచేయాలి

-స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్

హైదరాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ఎంఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం మంగళవారం తార్నాకలోని ప్రధాన కార్యాలయంలో జరిగింది. పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఎంసి కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, వివిధ విభాగా ధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, యూబీడీ, స్పోర్ట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు సంబంధించిన అజెండాలో పొందుపరిచిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించిన జయేష్ రంజన్,వివిధ విభాగాల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్దేశిత లక్ష్యాలను గడువులోపు పూర్తి చేసి, ప్రజలకు స్పష్టమైన ఫలితాలు కనిపించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి : ఎంఎంసి కమిషనర్

పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు. 99రోజుల కార్యాచరణ, ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడలో ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహించి పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబీస్ వ్యాక్సినేషన్ వేశారు. ఈ శిబిరాన్ని ఎంఎం

ఎంఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, చిత్రంలో ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సీ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డిమంగళవారం సందర్శించి శిబిరం నిర్వహణను పరిశీలించి వీధికుక్కల దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా జంతువులకు సమ యానికి వ్యాక్సినేషన్ చేయించ

రామాలయంలో నరసింహ ఇష్టి, పూర్ణాహుతి కార్యక్రమాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కూకట్‌పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ, హనుమ మూర్తి స్థాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామాలయంలో శాంతి పాఠం, మూలమంత్ర హవనాలు, శ్రీ నరసింహ ఇష్టి, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ గరుడ, హనుమ మూర్తుల స్థాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా రామాలయంలో ప్రతిరోజు నిత్య హోమాలు, వివిధ రకాల కైంకర్యాలు స్వామివారికి జరుగుతున్నాయని ఈ సందర్భంగా 29వ తేదీన ప్రజలందరూ కూడా గరుడ, హనుమ మూర్తులకు స్వయంగా క్షీరాభిషేకం చేసుకునే భాగ్యం కలుగుతుందని ప్రజలందరూ కూడా ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొని సీతారామచంద్రస్వామి వార్ల ఆశీస్సులు పొందగలరని ఆకాంక్షించారు.

ఖైరతాబాద్‌లో కొత్త నియామకాలు

- మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం

నియామక పత్రాలు అందుకున్న దృశ్యం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

ఖైరతాబాద్ నియోజకవర్గంలో రాజకీయ చురుకుదనం నెలకొంది. కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగా ఏర్పడిన డివిజన్లకు నాయకత్వ నియామకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ ప్రెసిడెంట్లు, బ్లాక్ ప్రెసిడెంట్లు, జిల్లా సెక్రటరీలను అధికారికంగా నియమించారు. ఈ సందర్భంగా బి. లావణ్య, మేరీ లను జిల్లా సెక్రటరీలుగా నియమించగా, కె. శ్రీదేవిని బ్లాక్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. అలాగే జి. మాధవిని సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్‌గా, పి. భవాని గౌడ్‌ను జూబ్లీహిల్స్ డివిజన్ ప్రెసిడెంట్‌గా, ఎల్లమ్మను ఎర్రమంజిల్ డివిజన్ ప్రెసిడెంట్‌గా నియమించారు. నియామక పత్రాలను ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు నాయకత్వంలో మరింత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

హైదరాబాద్ పార్లమెంట్ బిఎస్పీ ఇంఛార్జ్‌గా రామ్ చరణ్ దాస్

రామ్ చరణ్ దాస్‌కు నియామక పత్రం అందజేస్తున్న బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహిం శేఖర్

చార్మినార్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

పాతబస్తీకి చెందిన మూల రామ్ చరణ్ దాస్ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఎస్పీ ఇంఛార్జ్‌గా నియమితుల య్యారు. బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహిం శేఖర్, ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణలు మంగళవారం జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఎస్పీ ఇంఛార్జ్‌గా నియమితులైన రామ్ చరణ్ దాస్‌కు నియామక పత్రం అందజేశారు. కాగా రామ్ చరణ్ దాస్ చార్మినార్ నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షులుగా, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా, కోశాధికారిగా పార్టీ బలోపేతం కోసంపని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాలలో కమిటిలు వేసి పాతనగరంలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. తనను హైదరాబాద్ పార్లమెంట్ బిఎస్పీ ఇంఛార్జ్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహిం శేఖర్, ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణలకు రామ్ చరణ్ దాస్ ధన్యవాదాలు తెలియజేశారు.

మంగ్లీపై యూట్యూబ్ ఛానల్స్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి

సమావేశంలో మాట్లాడుతున్న మేఘ్‌రాజ్

సైఫాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ప్రముఖ గాయని మంగ్లీని టార్గెట్ చేసి అసభ్యకర పోస్టులు పెడుతూ తనని అభాసు పాలు చేస్తున్నాయని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంగ్లీ వ్యక్తిగత మేనేజర్ మేఘ్‌రాజ్ చెప్పారు.. మంగ్లీపై కొంత మంది వ్యక్తులు, యూట్యూబ్ ఛానల్స్ కావాలని తమపై బురద చల్లుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగ్లీతోపాటు ఆమె కుటుంబాన్ని ఇందులోకి లాగి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆమె పలు సందర్భాల్లో బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగ్లీపై ఆరోపణలు గుప్పించిన వ్యక్తులు ఇప్పుడు ఎక్కడున్నారని, కావాలనే ఆమెపైన గ్లోబల్ ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. మంగ్లీ ఎక్కడ ఎండర్స్మెంట్ చేయలేదని త్వరలో నిజాలు బహిర్గతమవుతాయని స్పష్టం చేశారు. అసలు ఈ కేసులో మంగ్లీ ప్రమేయం ఉందా? లేదా? అనేదానిపైన విచారణ కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో నవీన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ స్ట్రామ్ వాటర్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్



పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

మోండా డివిజన్ శివాజీ నగర్ లో కొనసాగుతున్న డ్రైనేజీ స్ట్రామ్ వాటర్ పనులను శనివారం మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేష్, జిత్తు, ప్రశాంత్, హరి, సాయి, నర్సింగ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నందిని సిధారెడ్డికి అభినందన సభ

నందిని సిధారెడ్డిని సన్మానిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాసిం తో పాటు తెలుగు ఆచార్యులు

తార్నాక, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి డా. నందిని సిధారెడ్డికి ఆర్ట్స్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు డా. ఏలె విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య ఎం. లింగప్ప, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి. కాశీం, పూర్వాధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డా. ఎస్. రఘు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఏ తెలుగు విద్యార్థులు నాగేటి సాలల్లో నా తెలంగాణ" పాటను ఆలపించి సభను ఆకట్టుకున్నారు. ప్రముఖ విమర్శకులు డా. బెల్లంకొండ సంపత్ కుమార్ "అనిమేష" కావ్యాన్ని విశ్లేషిస్తూ కరోనా కాలపు సామాజిక వాస్తవాలు, మానవీయ విలువలు, ప్రకృతి–మనిషి సంబంధాలను వివరించారు. అతిథులు నందిని సిధారెడ్డి సాహిత్య సేవలను కొనియాడుతూ, ఆయన రచనల్లోని సామాజిక చైతన్యం, తెలంగాణ భావజాలాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా అనిమేష" కావ్యాన్ని 22 భారతీయ భాషల్లోకి అనువదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ తాను పొందిన అనేక అభినందన సభల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ నిర్వహించిన ఈ సభ ఎంతో ఆత్మీయంగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థులు కవిత్వాన్ని ప్రేమించాలని, పురస్కారాల కోసం కాకుండా అంతరంగ అనుభూతి కోసం రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రత్యేక కవితా పఠనం నిర్వహించి, పాల్గొన్న వారికి పుస్తకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాళేశ్వ రం శంకరం, కందుకూరి శ్రీరాములు, డాక్టర్ బానాల శ్రీనివాసరావు, పరిశోధక విద్యార్థులు, పిజి విద్యార్థులు, అనేక కళాశాలల విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి : పద్మారావు

సమావేశంలో పాల్గొన్న కార్యవర్గం. చిత్రంలో టి.పద్మారావు, వినయ్‌కుమార్ తదితరులు

సైఫాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాల రిజర్వేషన్ విధానం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నియామకాలు పారదర్శకంగా జరగడం లేదని, ఈ ఉద్యోగాల ఖాళీలపై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం లక్డికాపూల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆమోదించిన పలు తీర్మానాలను సంఘం పూర్వ అధ్యక్షుడు టి.పద్మారావు మీడియాకు తెలిపారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు అమలు జరగడం లేదని, ఈ నియామకాల్లో రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, ఇకపై రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని కొనసాగించరాదని, ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా ఉండాలని తీర్మానించడం జరిగింద ఆయన చెప్పారు. పై తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే విధంగా వత్తిడి తీసుకువస్తామని, వాటి అమలు కోసం త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాదారం వినయ్‌కుమార్, కోశాధికారి స్వరాజ్య విజయ్‌కుమార్, సభ్యులు కేశవరావు, బాబూరావు, ఆర్. సంపత్‌కుమార్, ఎం.పల్లవి, సరళ, యాదయ్య, వెంకటేశ్వర్లు, ఎస్.వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటర్‌ల జాబితాలో పేర్లను సవరించుకోవాలి : మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్

జన గణన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్

సికింద్రాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను ప్రత్యేక సమగ్ర సర్వే ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టిందని ఇది సాధారణ సవరణ కంటే సమగ్రంగా ఉంటుందని మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ అన్నారు. బౌద్ధ నగర్ డివిజన్ ఎల్.నారాయణనగర్ లోని 168. పోలింగ్ బూత్ లో తార్నాక డిప్యూటీ కమిషనర్ జ్యోతి తో కలిసి తనిఖీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ, మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు, నకిలీ నమోదులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగిస్తారని డిప్యూటీ కమిషనర్ జ్యోతి తెలిపారన్నారు. విదేశీ అక్రమ వలసదారుల గుర్తింపు, పుట్టిన ప్రదేశం ఆధారంగా అక్రమ విదేశీయుల వలసదారులను ఓటర్ల జాబితా నుండి తొలగించడం ఒక ప్రధాన లక్ష్యమని, 20 సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా జరుగుతుందని నకిలీ ఓట్లు ప్రజాస్వామ్యానికి ముప్పని మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్త ఓటర్ల నమోదు అర్హులైన యువత, ఇతర అర్హులను చేర్చడం. జరుగుతుందని ఓటర్ల జాబితా సవరణకు అందరూ సహకరించాలని మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఎంసీ మల్లికార్జున్, మోహన్ రెడ్డి, ప్రసాద్, రోజా, బిజెపి నాయకులు రవి ప్రసాద్ గౌడ్, రాజు గౌడ్, బబ్లు, బాబు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే బాలికలకు అవగాహన కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎస్ఐ రాజశేఖర్

అత్తాపూర్ ఏప్రిల్ 28, ప్రభాతవార్త : టీనేజీ గర్భధారణను తగ్గించాలంటే అవగాహన, విద్య, కుటుంబ సహకారం చాలా అవసరమని బాలికలకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించాలని రాజేంద్రనగర్ ఎస్ఐ రాజశేఖర్ , ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక, మెడికల్ ఆఫీసర్ డా. అనూషలు పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ వార్డు ఆఫీస్‌లో చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమంలో టీనేజ్ యువతుల గర్భధారణంపై అవగాహన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ.... తల్లిదండ్రులు యుక్తవయస్సు పిల్లలతో ఏ విధంగా మాట్లాడాలి వారికి శారీరకంగా మానసికంగా జరిగే మార్పు పట్ల తల్లిదండ్రులు, పిల్లలకు అవగాహన కల్పించారు. 16 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లి చేస్తే గర్భందాల్చితే శరీర వికాసం పూర్తికాకపోవడం వల్ల కష్టాలు, రక్తహీనత, పోషకాహారం లోపం, తల్లి, శిశువు ఆరోగ్యానికి ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఓపెన్‌గా మాట్లాడాలని స్కూల్స్‌లో సరైన ఎడ్యుకేషన్ ఇవ్వాలని .సోషల్ మీడియాకు పిల్లలు దూరంగా ఉండాలని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక, మెడికల్ ఆఫీసర్ అనూష, ఎంఎల్‌హెచ్ శ్రీవాణి, ఎన్ఎం కళావతి, అంగన్‌వాడీ టీచర్స్, ఆర్‌పిలు, ఆశావర్కర్లు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పేద ఆడపడుచులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి

యూసుఫ్‌గూడ మహ్మూద్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్.

యూసుఫ్‌గూడ ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను సమర్థ వంతంగా అమలు చేస్తుందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ అన్నారు. మంగళవారం యూసుఫ్‌గూడ మహ్మూద్ ఫంక్షన్ హాల్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్‌కు చెందిన 138 మందికి వెంగళ్‌రావునగర్ డివిజన్‌కు చెందిన 38 మందికి, యూసుఫ్‌గూడ బస్తీకి చెందిన 22 మందికి, బోరంబడ 109 మందికి, ఎర్రగడ్డ డివిజన్ 18 మందికి మొత్తం రూ.3 కోట్ల 25 లక్షల 37 వేల 700 విలువగల 325 మంది లబ్దిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సీఎన్‌రెడ్డి, సంగీతా శ్రీనివాస్ యాదవ్, భవానీ శంకర్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోరబండ సైట్3లో కల్వర్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బోరబండ సైట్3 నుంచి మాదాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని నాలా కల్వర్టు మరమ్మతు పనులను మంగళవారం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ పరిశీలించారు. గత కొన్ని రోజులుగా నాలా కల్వర్టు పనులు జరుగుతున్నప్పటికీ పనుల్లో కొంత జాప్యం జరగడంతో స్థానికంగా ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారటంతో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఒర్జినల్ సిటీ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయండి : టియూడబ్ల్యూజె



హైదరాబాద్ ఓల్డ్‌సిటీ జర్నలిస్టుల సంఘం ప్రతినిధులతో టియూడబ్ల్యూజె, హెచ్‌యుజె నేతలు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : ఒర్జినల్ సిటీ జర్నలిస్టుల సంక్షేమానికై హైదరాబాద్ ఓల్డ్‌సిటీ జర్నలిస్టుల సంఘం నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని, అవి జర్నలిస్టులకు చేయూతగా నిలవాలని టియూడబ్ల్యూజె కార్యదర్శి, హైదరాబాద్ ఓల్డ్‌సిటీ జర్నలిస్టుల సంఘం ప్రధాన సలహాదారులు వరకాల యాదగిరి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఉప్పుగూడలో జరిగిన హైదరాబాద్ ఓల్డ్‌సిటీ జర్నలిస్టుల సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వరకాల యాదగిరి మాట్లాడుతూ ప్రధానంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఆర్థిక నిధి సమకూర్చుకొనట, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, గుర్తింపు కార్డుల జారీ వంటి విషయాలను సీరియస్‌గా తీసుకొని సాధ్యమైనంత తొందరగా కార్యరూపంలోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా వచ్చే సంవత్సర డైరీ ముద్రనకు అవసరమైన కమిటీని నియమించుకొని ఆదిశగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్‌సిటీ సంఘం ప్రధాన సలహాదారులు వింజమూరి వెంకటాచారి, హైదరాబాద్ ఓల్డ్‌సిటీ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కుంభోజు రమేష్ , సంఘం ప్రధాన కార్యదర్శి బైరోజు భరతాచారి, కోశాధికారి కల్వగూరి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు తిరునగరి సాయి కిరణ్, కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌రావు, సంయుక్త కార్యదర్శి మహ్మద్ జాఫర్, ప్రచార కార్యదర్శి పున్న నిశాంత్, కార్యవర్గ సభ్యులు టి.ప్రకాష్, టి.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన జర్నలిస్టు హబీబ్ మృతికి సంతాప సూచకంగా సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సంఘం ద్వారా ముద్రించిన 2026-27 డైరీలను జర్నలిస్టులకు అందజేశారు.

రైతుడిస్కం విధివిధానాలపై కమిటీ వేయాలి

-సంఘాలతో చర్చించకుండా ఉద్యోగుల విభజన చేస్తే ఉద్యమం

-తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ

మింట్‌కాంపౌడ్‌లో సమావేశమైన జేఏసీ నేతలు సాయిబాబు, రత్నాకర్, శ్రీధర్, సదానందం తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

రైతు డిస్కం (టిజిఆర్‌డిసిఎల్) విధివిధానాలపై ప్రభుత్వం కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈడిస్కం సాధ్యసాధ్యాలపై అనుమానాలున్నాయని వాటని నివృత్తి చేయాలన్నారు. అలాగే ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఎంప్లాయిస్ విభజన చేస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈమేరకు బుధవారం మింట్‌కాంపౌండ్‌లోని 1104 యూనియన్ ఆఫీసులో చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, జనరల్ సెక్రటరీ శ్రీధర్ ఆధ్వర్యంలో జేఏసీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతు డిస్కంతో ఇటు రైతులకు గాని, వినియోగదారులకు గాని, విద్యుత్ ఉద్యోగస్తులకు గాని ఇప్పుడున్న దాని కన్నా మేలు ఏమీ జరగదని ఈకావున దీని ఏర్పాటుపై పునరాలోచించాలన్నారు. అలాగే రైతు డిస్కం కి ఆప్షన్ ఇచ్చిన ఉద్యోగులకు ప్రమోషన్ ఇస్తామని సిఎండి చెప్పడం జరిగింది కానీ ఇప్పుడున్న ఆర్‌వోఆర్, వివిధ విద్యుత్ సంస్థల ఉద్యోగుల సీనియారిటీ విషయంలో సమస్యలు వస్తాయని సిఎండీకి వివరించినట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే రెండు డిస్కంలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని కొత్త సబ్ స్టేషన్‌లకు ఆపరేటర్లు కూడా లేరన్నారు. ప్రస్తుత డిస్కంలో నుండి 1000 మంది అధికారులు 1000 మంది కార్మికులను రైతు డిస్కం కు పంపిస్తే ఈ రెండు డిస్కంలలో మరింత సిబ్బంది కొరత ఏర్పడుతుందన్నారు. అలాగే రైతు డిస్కంలో కూడా ఈవెయ్యి మంది కార్మికులతో అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫార్మర్లను, లైన్లను నిర్వహించడం, రైతులకు నిరంతర విద్యుత్ అందిచడం కష్ట సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వం ఒకవేళ తప్పనిపరిస్థితుల్లో డిస్కంను కొనసాగించాల్సిన పరిస్థితి వస్తే కొత్త పోస్టులు సాంక్షన్ చేయాలని.. అప్పటివరకు డిప్యూటేషన్ పై మాత్రమే తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కోకన్వీనర్ తాజుద్దీన్ బాబా, సదానందం, కుమారస్వామి, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, స్వామి, మహిపాల్, జి నాగరాజు, భూపాల్ రెడ్డి, యజ్ఞ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాతనగరంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి : మహేష్ కుమార్ గౌడ్

సమావేశంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇంఛార్జి మీనాక్షీ నటరాజన్, ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్

చార్మినార్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి తెలంగాణ ఇంఛార్జి మీనాక్షీ నటరాజన్, ఏఐసిసి కార్యదర్శి సచిన్ సావంత్‌ల సమక్షంలో గాంధీభవన్‌లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాతనగరంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో బిఎల్ఎ, డివిజన్ కమిటీల నియామకంపై చర్చ జరిగింది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నియోజకవర్గాల కో ఆర్డినేటర్లు వారికి కేటాయించిన అసెంబ్లీలోని బిఎల్ఎ, డివిజన్ అధ్యక్షుల ప్రతి పాదనలను టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్‌కు సమర్పించారు. జిహెచ్ఎంసిఎన్నికలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు ఏఐసిసి తెలంగాణ ఇంఛార్జి మీనాక్షీ నటరాజన్ సూచనలను కో ఆర్డినేటర్లకు, జిల్లా అధ్యక్షునికి పార్లమెంట్ ఇంఛార్జి, కామాజీ మంత్రి సంబనీ చంద్రశేఖర్ సూచించటం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖాలీద్ సైపుల్లా, బిఎల్ఎ, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

అద్భుతంగా సాగిన హరికథాగానం

హరికథ భాగవతార్ చిరంజీవాచార్యను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) : త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో తెలంగాణ హరికథా కళాకారులు అభినందన లతో ప్రతి నెల నిర్వహించే హరికథ గానం మంగళవారం ప్రారంభం అయ్యాయి. నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ హరికథా భాగవతం చిరంజీవాచార్య చే ద్రౌపది స్వయం వరం హరికథ గానం చేశారు. రాయప్రోలు సుధాకర్ మృదంగం పై సుబ్రహ్మణ్యం వాయులీనం పై సహకారం అందించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి కళా కారులను సత్కరించి మాట్లాడారు ప్రతి నెలా 20 వ తేదీన ప్రముఖ హరి కథకులు చే హరి కథా గానం ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న (అమృతోత్సవం) శుభ సందర్భాన్ని పురస్కరించుకుని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు గానసభ అధ్యక్షుడు కళా వి .ఎస్ జనార్ధన మూర్తి వివరించారు.

చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడీలే పునాది

-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్యారెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్యారెడ్డి

చిక్కడపల్లి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :

చిన్నారులకు తొలి విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సతీమణి కావ్యారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీనగర్ డివిజన్ వీవీ గిరి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ రామ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, వివిస్టి రాజు, దామోదర్, సత్తి రెడ్డి, ప్రకాష్ యాదవ్, సాయి కుమార్, సంయుక్త రాణి, సాయి కృష్ణ యాదవ్, సాయి గౌడ్, అంగన్వాడీ టీచర్ ప్రమీల, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి 1.35 కిలోల వెండి కవచం

కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

చిక్కడపల్లి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) : జవహర్‌నగర్ టీఆర్టీలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి 1.35 కిలోల వెండి కవచాన్ని దాత లక్ష్మారెడ్డి మంగళవారం సమర్పించారు. ముఖ్య అతిధిగా బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వినయ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, ఆనంద్ రావు, సాయి కుమార్, అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్, స్థానిక ప్రముఖులు శ్రీనివాస్ యాదవ్, కార్యక్రమ నిర్వాహకులు ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్ రావు, సంజీవ రావు, హరిందర్ రెడ్డి, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఏసిపి సంజయ్

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ సంజయ్.

బేగంపేట ఏప్రిల్ 28, ప్రభాతవార్త

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యంతో జరుపుకోవాలని సైఫాబాద్ ఏసీపీ సంజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం లేక్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఎంఎస్ మక్తా కమ్యూనిటీ హాలులో ముస్లీం మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులు, కసాయిల ప్రతినిధులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సంజయ్ మాట్లాడుతూ పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా జంతువుల వధ, వ్యర్థాల తొలగింపు విషయంలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లేక్ పోలీస్‌స్టేషన్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు, సైఫాబాద్ ఎస్‌హెచ్ ఓ సీతయ్య లేక్ డిఐ శ్రీనివాసరావు, ఎస్సైలు బాలరాజు, ప్రసన్న, సైఫాబాద్ ఎస్సై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మారథాన్ 'చారిటీ బిబ్స్' షురూ

పోస్టర్ ఆవిష్కరిస్తునన్న సావన్ బార్వాల్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

నగరంలో అత్యంత వైభవంగా జరిగే మారథాన్ 15వ ఎడిషన్‌కు సంబంధించి చారిటీ బిబ్స్ కార్యక్రమాన్ని హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ అధికారికంగా ప్రారంభించింది. మంగళవారం ఎఫ్‌టీసీసీఐలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ మారథాన్ రన్నర్, జాతీయ రికార్డు విజేత సావన్ బార్వాల్ ఈ బిబ్స్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పరుగుతో సామాజిక మార్పు అని ఈ మారథాన్ కేవలం శారీరక దృఢత్వం కోసమే కాకుండా, సమాజంలో మార్పు తీసుకురావడానికి ఒక వేదికగా నిలుస్తోందన్నారు. రన్నర్లు ఈ చారిటీ బిబ్స్ ద్వారా పరుగులో పాల్గొంటూనే, తమకు ఇష్టమైన సామాజిక సేవా కార్యక్రమాల కోసం నిధులను సేకరించవచ్చునన్నారు. ఈ సంవత్సరం ఇప్పటికే 35 స్వచ్ఛంద సంస్థలు ఈ మారథాన్‌తో చేతులు కలిపాయని వీటి ద్వారా విద్య, వైద్యం, పర్యావరణం వంటి వివిధ రంగాల్లో సేవలందించేందుకు నిధుల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పైనా ప్రత్యేక దృష్టి : కెటిఆర్



కంటోన్మెంట్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా నేతలతో కేటీఆర్ సమావేశంహైదరాబాద్ జిల్లా పార్టీ ప్రజా ప్రతినిధులతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ఎమ్మెల్యేలు ముటా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, శ్రీమతి వాణిదేవి, శ్రీ.జక్కుల మహేశ్వర్ రెడ్డి(మాజీ ఉపదక్షుల, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మీజీ సభ్యులు లోకనాథం, శ్రీ.పాండు యాదవ్, అనిత ప్రభాకర్, నళిని కిరణ్. ప్రధానంగా ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రతి నియోజకవర్గానికి అత్యంత కీలకమని, దీనిని పార్టీ శ్రేణులు సీరియస్ గా తీసుకొని పకడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు.

నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటకు కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

5వ వార్డు వాసవి నగర్ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త: నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం 5వ వార్డు వాసవి నగర్‌లో నిర్వహించిన వాసవి నగర్ కాలనీ నూతన కమిటీ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాసవి నగర్‌లో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు,పారిశుద్ధ్యం వంటిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వాసవి నగర్ నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు విడుదల చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వాసవి నగర్ కాలనీ అధ్యక్షుడు తెలుకుంట సతీష్ గుప్త అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి మనిగల్ల శ్రీనివాస్, కోశాధికారి మాజేటి రాజేశ్, ఉపాధ్యక్షులు మన్‌సాను పల్లి అమర్‌నాథ్,కమిటీ సభ్యులు గౌరి శెట్టి రాంబాబు,ఏ.మనోజ్, పి.రాఖేష్, డి.లింగేశ్, పబ్బతిరాజా క్రిష్ణ,మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం మాజీ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులకు ఇంధన సరఫరా పునరుద్దరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

ముషీరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: ఇంధన కొరతపై తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని, పెట్రోల్ బంకులకు పూర్తి స్థాయిలో ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రమైన పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడిందని, సామాన్య ప్రజలు, రైతులు, రవాణా రంగం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవటానికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమేనని, సమన్వయ లోపం వల్లనే కృత్రిమ కొరత ఏర్పడిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ముడి చమురు నిల్వలు ఉన్నాయని చెబుతుంటే, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు డీలర్లకు క్రెడిట్ సదుపాయం నిలిపివేయటం ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్ జాతీయ రహదారులపై ఇంధనం దొరక్క వందలాది వాహనాలు నిలిచిపోతున్నాయని, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల నుంచి పల్లెల వరకు నో స్టాక్ బోర్డులే దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రబీ కోతల సీజన్‌లో డీజిల్ దొరక్క ట్రాక్టర్లు, హార్వెస్టర్లు మూలకు పడ్డాయని, ఇది రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి, ఆయిల్ కంపెనీలు కావాలనే సరఫరాను తగ్గిస్తున్నాయా, లేక బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారా అనే అంశాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఇంధన కొరతపై ప్రజలకు భరోసా ఇవ్వాలని, లేనిపక్షం తెలంగాణ తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సుదర్శన్‌రెడ్డి, ఎం.శ్యాంసుందర్, కరణం కిరణ్, తడక వినోద్, భానుప్రకాష్, సుక్రవేది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాపరమేశ్వరి, పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

వేడుకల్లో దొత్తుల శ్రీనివాస్,ఆనందేసి వేణుబాబు,నాసా నర్సింగరావు,గుడిమని కేశవులు తదితరులు..

కార్వాన్,ఏప్రిల్ 28(ప్రభాతవార్త)
కార్వాన్,సబ్జీమండిలో గల శ్రీ గంగాపరమేశ్వరి,శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ 28వ వార్షికోత్సవ వేడుకలు సబ్జీమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా నిర్వహించిన కార్యక్రమంలో దేవతమూర్తులకు కుంభాభిషేకం,హోమం,అన్న ప్రసాదం,బలి హారానం ఇత్యాది కార్యక్రమాలతో పాటు బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్,ప్ర.కార్యదర్శి ఆనందేసి వేణుబాబు,ఉపాధ్యక్షులు నాసా నర్సింగరావు,గుడిమని కేశవులు,ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రం శివశంకర్,పూస శ్రీనివాస్,గౌటీ నర్సింగరావు,పెద్ది క్రాంతి కుమార్,రాజేష్,అన్నప్రసాద దాత పల్లెల గన్షామ్ వారి బృందం తదితర బస్తి వాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీనేజ్ యువతకు సోషల్ మీడియా పరిమితులు అవసరం

చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న స్త్రీలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):
మార్థాండ నగర్‌లో నిర్వహించిన చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమంలో టీనేజ్ యువత సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. రోజువారీ వినియోగానికి పరిమితులు పెట్టుకుని, చదువు, వ్యక్తిగత అభివృద్ధికి ఆటంకం కలగకుండా చూసుకోవాలని మార్తాండ నగర్ వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగబోయిన హైమావతి తెలిపారు.మంగళవారం మహిళా, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ కేంద్రం2లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆదిత్య నగర్ సెక్టార్ సూపర్వైజర్ ఠాగూర్ కోమలబాయి, ఐసిపిఎస్ ప్రతినిధి సరస్వతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లి చేయడం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని, తల్లి, శిశువుకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. 18 సంవత్సరాల తరువాతే వివాహం జరపాలని తల్లిదండ్రులకు సూచించారు.అలాగే తల్లి దండ్రులు పిల్లలతో ప్రతిరోజూ మాట్లాడి, వారికి నమ్మకం కలిగిస్తూ సరైన మార్గదర్శనం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించేందుకు కుటుంబం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎడీ సునంద, సీఆర్పీలు గీత, దుర్గా, అంగన్వాడీ కార్యకర్తలు మణి జ్యోతి, నాగ శ్రీలత, లక్ష్మీ ప్రవీణ, కళ్యాణి, ఖైరునిస, లక్ష్మీకాంతం, శైలజ, శిబా, ఆశా కార్యకర్తలు హలీమా, రేష్మ, కిషోర్‌తో పాటు బాలికలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా, ఇంటింటి సర్వేలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే తలసాని

కంటోన్మెంట్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త: ఓటర్ జాబితా సవరణ కోసం మే 1 నుంచి నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమం పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్.ఐ. ఆర్. సర్వేపై ఇప్పటికే దేశ వ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సర్వే సమయంలో ప్రజలు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటింటి సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు,ఓటర్ జాబితాతో సరి చూసుకునే

బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

విధంగా చేయాలన్నారు. ఇంటింటికి నిర్వహించే సర్వేలో బి.ఎల్.ఓలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల హరిక్రిష్ణ, గుర్రం పవన్ కుమార్ గౌడ్,అత్తిలి శ్రీనివాస్ గౌడ్,కొలను బాల్‌రెడ్డి,వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి,కిషోర్,అశోక్ యాదవ్, యేసూరి మహేష్,బాల్ రాజ్, శ్రీకాంత్ రెడ్డి,జయరాజు,తదితరులు పాల్గొన్నారు.

22 దుకాణాల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

నిజాంపేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
మానవత్వానికి మించిన సేవ లేదని మరోసారి నిరూపిస్తూ, ప్రగతి నగర్‌లో కేజీఆర్ కన్వెన్షన్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాద బాధితులకు వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం అండగా నిలిచింది. హ్యాండ్స్ ఆఫ్ హోప్ పేరుతో చేపట్టిన ఈ సహాయక కార్యక్రమం ద్వారా అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన 22 ఫర్నిచర్ దుకాణాల కుటుంబాలకు విద్యార్థులు, సిబ్బంది సహాయం అందించారు.షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగినప్పటికీ ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. అయితే జీవనాధారమైన దుకాణాలు కాలిపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో పడిన విషయం తెలుసుకున్న ఎన్ఎస్ఎస్ బృందం వెంటనే స్పందించింది. కళాశాల ప్రాంగణంలో విరాళాల సేకరణ చేపట్టి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి సుమారు రూ.33,500 నగదుతో పాటు బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు తదితర సహాయ సామాగ్రిని సమకూర్చారు.మొత్తం రూ.65,000 విలువైన ఈ సహాయక వస్తువులను 30 మంది ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు బాధిత కుటుంబాలకు స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచా

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ర్యులు డా. బి. చెన్నకేశవరావు మాట్లాడుతూ విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాదు. తోటి మనుషుల కష్టాల్లో పాలుపంచుకోవడం, సామాజిక బాధ్యతను అలవర్చుకోవడం కూడా విద్యలో భాగమే. మా విద్యార్థులు చూపిన మానవత్వం గర్వకారణం. ఈ సహాయం బాధితులకు ధైర్యం, ఆశ నింపుతుందని నమ్ముతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారిణి డా. బి. ప్రత్యూష, కార్యక్రమ అధికారి డా. టి. శివ నాగేశ్వరరావు, మాజీ కార్యక్రమ అధికారి డా. బి. నరేంద్ర కుమార్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఆపద సమయంలో ముందుకు వచ్చి సహాయం చేసిన కళాశాల యాజమాన్యం, విద్యార్థులను స్థానికులు అభినందించారు.

మేడేను విజయవంతం చేయాలి : నర్సింహ్మా

పికెట్ గ్రౌండ్‌లో మేడే గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసి నేత నర్సింహ్మా

కంటోన్మెంట్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1న నిర్వహించతలపెట్టనున్న మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్మిక సంఘాలు ఏకం కావాలని ఏఐటీయూసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన మేడే గోడ పత్రికను మంగళవారం సికింద్రాబాద్ జెబిఎస్ సమీపంలోని పికెట్ గార్డెన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ మే1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే వేడుకలకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీ భావాన్ని చాటాలన్నారు. నప్రపంచ కార్మికుల చరిత్రలో మేడేకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

కువైట్‌లో ఉన్న తెలంగాణ వాసికి కిషన్‌రెడ్డి సాయం

హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: గత 12 సంవత్సరాలుగా కువైట్‌లో నివసిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా, అనంతారం గ్రామానికి చెందిన రాంపల్లి కృష్ణ తీవ్ర అనారోగ్యానికి గురవటంతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించి, సాయం అందించారు. విదేశీ మంత్రిత్త శాఖ అధికారుల సహాయంతో కువైట్‌లోని భారత ఎంబసీ అధికారులతో మాట్లాడి, కృష్ణకు మెరుగైన వైద్యం అందించారు. అయినప్పటికీ, కృష్ణ ఆరోగ్యం క్షీణించి, మంగళవారం మృతి చెందటంతో ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామంకు తీసుకు వచ్చేందుకు కిషన్‌రెడ్డి కార్యాలయం కృషి చేస్తోంది. కష్ట సమయంలో కేంద్రమంత్రి దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందించి, సాయం అందిస్తున్న కిషన్‌రెడ్డికి కృష్ణ కుటుంబసభ్యులు ధన్యవాదములు తెలియచేశారు.

డ్రగ్స్‌ను నియంత్రించేందుకు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కార్ఖాన పోలీసులు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:
ప్రజలు రోడ్డు భద్రతా, పారిశుధ్యం,ఆరోగ్యంతో పాటు డ్రగ్స్,గంజాయిని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం కార్ఖాన పోలీసులు నిర్వహించిన డ్రగ్స్,గంజాయిని నియంత్రించడానికి ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. నేరాలను నియంత్రించేందుకు కాలనీల్లో సీసీటీవి కెమెరాలను,వీధి దీపాలు సక్రమంగా ఉంచే విధంగా చూడాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్ఖాన డిఐ బబ్యానాయక్,ఎస్ఐ జయంతి పాల్గొన్నారు.

నాగలింగేశ్వర స్వామి దేవస్థానం అష్టమ వార్షికోత్సవం

ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న అరికెపూడి గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానము 8వ (అష్టమ) వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాత్రికేయుడికి ఆర్థిక చేయూత

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్

దుండిగల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్‌కు చెందిన పాత్రికేయుడు తేజోమూర్తి తల్లి అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న దుండిగల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, మంగళవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు.చికిత్స నిమిత్తం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తేజోమూర్తికి రూ.21 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ పాత్రికేయులు సమాజానికి చేసే సేవ అమూల్యమని, వారికి అవసరమైన సమయంలో తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఆర్థిక సహాయం అందించిన శంకర్ నాయక్‌కు యూనియన్ నాయకులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గోలిపల్లి దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డెబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ల మృత్యుఘోష...

హైదర్‌నగర్, నిజాంపేట్‌లో ఇద్దరి మృత్యువాత...

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :
కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జలమండలి, ట్రాఫిక్ విభాగాల నిర్లక్ష్యం కారణంగా రోడ్లపై నడుస్తున్న ట్యాంకర్లు 48 గంటల వ్యవధిలో ఇద్దరి నిండు ప్రాణాలను బలిగొన్నాయి. సోమవారం రాత్రి హైదర్‌నగర్‌లో మంగళవారం నిజాంపేట్‌లో జరిగిన దారుణాలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. హైదర్ నగర్ మెయిన్ రోడ్డులో అతివేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు వాటర్ ట్యాంకర్, బైక్‌పై వెళ్తున్న లక్ష్మణ్(32) అనే యువకుడిని ఢీకొట్టింది. ట్యాంకర్ చక్రాల కింద పడిన అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ట్యాంకర్ డ్రైవర్ హారన్ కొడుతూ పిచ్చెక్కినట్లు వచ్చి తొక్కేశాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అలాగే నిజాంపేట్ ఎక్స్ రోడ్డులోని మే ఫీల్డ్ రెస్టారెంట్ వద్ద మంగళవారం ఉదయం అదుపుతప్పిన వాటర్ ట్యాంకర్ రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టి చక్రాల కింద నలిపేసింది. టన్నుల బరువున్న ట్యాంకర్ చక్రాలు తలపై నుంచి వెళ్లడంతో మెదడు చితికిపోయి, శరీరం నుజ్జునుజ్జయింది. రోడ్డంతా రక్తసిక్తం కావడంతో భయానక దృశ్యాన్ని చూసిన ప్రయాణికులు కేకలు వేస్తూ పరుగులు తీశారు.రెండు ఘటనలపై నిజాంపేట్, కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్యాంకర్లను సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఏఐ ఆధారిత పరిశోధనపై జాతీయ సదస్సు

చిక్కడపల్లి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) : బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీలో ఏఐ ఆధారిత పరిశోధన విధానం , మేనేజ్‌మెంట్ , సామాజిక శాస్త్రం ఫంక్షనల్ అనువర్తనాలు" అనే అంశంపై జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించగా, సుమారు 40 పరిశోధనా పత్రాలు అందాయి. వీటిలో 25 మంది పరిశోధకులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికల ద్వారా తమ పరిశోధనలను సమర్పించారు. సదస్సు ప్రిన్సిపల్ డా. బి. అంజన్ కుమార్ అధ్యక్షత వహించగా, డైరెక్టర్లు డా. జి. యాదగిరి, డాక్టర్ శాస్త్రి,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీకి చెందిన డా. జె. సురేష్ రెడ్డి పాల్గొని, పరిశోధన రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెరుగుతున్న ప్రా


బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఏఐ ఆధారిత పరిశోధనపై జాతీయ సదస్సు నిర్వహించిన దృశ్యం

ధాన్యతను విశదీకరించారు.ప్యానెల్ సభ్యులుగా డా. శాంతి శ్రీ, ప్రొఫెసర్ అప్పలయ్య మీసాల, డా. జె. సురేష్ రెడ్డి పాల్గొని పరిశోధనలపై విలువైన సూచనలు అందించారు. టెక్నికల్ సెషన్లు రెండు దశల్లో నిర్వహించబడగా, పరిశోధకులు తమ సృజనాత్మక ఆలోచనలు, పరిశోధన ఫలితాలను సమర్థవంతంగా ప్రదర్శించారు. ఈ సెషన్లు పాల్గొనేవారికి జ్ఞాన మార్పిడి వేదికగా నిలిచాయి.

పేదల సంక్షేమంలో రాజీ పడకుండా పాలన : ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త):
తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తోందని, పేదల సంక్షేమంలో రాజీ పడకుండా పాలన సాగిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మంగళవారం షేక్‌పేట్, నాంపల్లి, హిమాయత్‌నగర్ ఎంఆర్వో కార్యాలయాల పరిధిలోని లబ్ధిదారులకు హైదరాబాద్ ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద సుమారు రూ.1.30 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.6 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా కాపీ చేస్తున్నారని విమర్శించారు.ఇటీవల కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ప్రజలకు

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దానం

అందుబాటులో ఉన్న ప్రభుత్వంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కుటుంబ విభేదాల కారణంగానే కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేసిందని అన్నారు. తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.మహిళల సాధికారత కోసం ప్రతి నియోజకవర్గానికి 1000 కుట్టు యంత్రాలు, అలాగే 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మామిడి నర్సింగ్ రావు, వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, రమణ గౌడ్, జూబ్లీహిల్స్ శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ అధ్యక్షుడు అంతోని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంజారాహిల్స్ రవి, సర్వరాజ్, శ్రీనివాస్, అశోక్, రాజేందర్ తదితరులు, అలాగే పార్టీ, యువ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : అదనపు డిసిపి మజీద్

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :
సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చార్మినార్ జోన్ అదనపు డీసీపీ మొహమ్మద్ మజీద్ కోరారు. తద్వారా సైబర్ మోసగాళ్ళ నుండి రక్షించు కోగలుగుతామన్నారు. అదేవిధంగా తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను చైతన్యపర్చాలని సూచించారు. మంగళవారం సాయంత్రం గౌలిపురా మిత్రాక్లబ్‌లో నిర్వహించిన అవగాహణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఛత్రినాక డివిజన్ ఏసీపీ సిహెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఓటిపిలు, పిన్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోను పంచుకోరాదన్నారు. తెలియని లింకులు తెరవద్దని, అనుమానాస్పద ఫోన్ కాల్స్‌కు స్పందచవద్దని వివరించారు. అధికారిక వనరుల నుండి మొబైల్ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆన్‌లైన్ లావాదేవీలకు ముందు వెబ్‌సైట్ లింకులను, యాప్‌లను ఒకటికి రెండు సార్లు నిర్ధారించుకోవాలని హితవు పలికారు. నకిలీ ఉద్యోగ ఆఫర్లు, మోసపూరిత లోన్ యాప్స్, సైబర్ మోసాలపై అప్రమత్తత ఎంతో అవసరమన్నారు. ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ బి.కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో

సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పిస్తున్న అదనపు డీసీపీ ఎండి. మజీద్

వ్యక్తిగత సమాచారాన్ని పరిమతంగా మాత్రమే పంచుకోవాలని, బ్యాంకు లావాదేవీలను క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతరత్ర సెక్యూరిటీ అప్డేట్స్‌ను ఎప్పటికప్పుడు తాజా పర్చుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వలకు చిక్కితే వెంటనే సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు, 1930 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ డిఐ కృష్ణమూర్తి నాయుడు, స్థానిక బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడి ఆకాంక్షను నెరవేర్చేలా ప్రభుత్వం

- టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త
పేదవాడి ఆకాంక్షను నెరవేర్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల 32 ప్రధాన డిమాండ్లను ఏకకాలంలో అంగీకరించి ఆమోదించినందుకు, సమ్మె విరమింప చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం కెపిహెచ్‌బి కాలనీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమ్మె సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను కేవలం రెండు రోజుల్లోనే పరిష్కరించి వారి డిమాండ్లకు అంగీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గత ప్రభుత్వం

ఆర్టీసీ కార్మికుల సమక్షంలో పాల్గొన్న బండి రమేష్

ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల వెటకార ధోరణితో వ్యవహరించిందన్నారు. శంకర్ గౌడ్ తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యకి పాల్పడడం బాధాకరమన్నారు. అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

బేగంపేటలో పట్టపగలే చైన్ స్నాచింగ్ -మహిళా సెక్యూరిటీ గార్డు మెడలో గొలుసు అపహరణ

బేగంపేట ఏప్రిల్ 28,ప్రభాతవార్త
నగరంలో చైన్ స్నాచర్లు మళ్లీ రెచ్చిపోతున్నారు.బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలోని మలానీ హౌస్ సమీపంలో మంగళవారం ఉదయం పట్టపగలే ఓ వృద్దురాలి మెడలో నుంచి దుండగుడు బంగారు గొలుసును తెంచుకెళ్లాడు.అందిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.మలానీ హౌస్ లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న టి.వసంతకుమారి (61)ఉదయం పదిన్నర గంటల సమయంలో విధి నిర్వహణకు వెళ్తుంది.ఈ సమయంలో వెనుక నుంచి మోటారు సైకిల్ పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోని 6గ్రాముల బంగారు మంగళసూత్రం గొలుసును లాక్కొని పరారయ్యాడు.జరిగిన సంఘటనతో భయాందోళణలకు గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న ఆమె సహోద్యోగి సురేష్ బైకుపై నిందితుడిని ప్రకాశంనగర్ మెట్రోస్టేషన్ వరకు వెంబడించినప్పటికీ,దుండగుడు తప్పించుకున్నాడు. వెంటనే బాధితురాలు డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించింది. ఫిర్యాదు అందుకున్న బేగంపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలియజేసారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, SK Rita D/o Sri Kadthal Sudhakar R/o H.No.3-72/31/A, PJR Nagar, Khajaguda, Serilingampally, Hyd. TS. Changed my Name as KADTHAL RITHIKA.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్, HL&WBM సర్కిల్, హైదరాబాద్
చెరువులు-SE/HL&WBMC-క్రింది పనికి టెండర్లు కోరబడుతున్నవి.
క్ర.సం. 1, టెండర్ ప్రకటన నంబర్ & తేదీ: టెండర్ నోటీస్ నంబర్: 03/SE/HL&WBMC/2026-27, తేదీ: 27.04.2026, పని పేరు: 2026-27 ఆర్థిక సంవత్సరం కొరకు అనుమతి కొరకు అభ్యర్థన అనగా 01.04.2026 నుండి 31.03.2027కు (12 నెలలు)-సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద చెరువుల నిర్వహణ నిమిత్తం అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకం. అంచనా కాంట్రాక్ట్ విలువ: రూ.57,60,684.00/- పై టెండర్ దాఖలుకు చివరి తేదీ మరియు సమయం మరియు ఇతర వివరాలకు దయచేసి www.tender.telangana.gov.in వీక్షించండి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, HL&WBM సర్కిల్, హైదరాబాద్, 9381909379
DIPR.No.1567-PP/CL/Advt/1/2026-27, తేది: 28.04.2026

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT MALKAJGIRI
O.S. No. [illegible] OF 2026
[illegible]
AND
[illegible]
THIS IS TO INFORM YOU THAT THE ABOVE PLAINTIFF FILED THE ABOVE SUIT SEEKING THE RELIEF OF DECLARATION AS A LEGAL HEIRS OF LATE [illegible]. ANY MEMBERS OF THE GENERAL PUBLIC HAVE ANY OBJECTION TO GRANT SUCH DECLARATION, THEY ARE REQUIRED TO APPEAR BEFORE THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT MALKAJGIRI EITHER PERSON OR THROUGH AN ADVOCATE ON [illegible] AT [illegible] A.M. AND FILE THEIR OBJECTIONS, IF ANY. PLEASE NOTE THAT IN CASE OF NON APPEARANCE THE COURT SHALL PROCEED WITH THE MATTER IN ACCORDANCE WITH LAW.
ISSUED UNDER THE ORDERS OF THE HON'BLE COURT
MOHAMMAD SALEEM
B.V. RAMANA SARMA
ADVOCATES
[illegible]

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KUSHAIGUDA
OS. No. 385 OF 2026
BETWEEN:
1. Madhyacharyula Sunanda W/o Late Madhyacharyula Sandilya
2. Madhyacharyula [illegible] D/o Late Madhyacharyula Sandilya
PLAINTIFFS
AND
1. Sub-Registrar
2. All Concerned
DEFENDANTS
To
ALL CONCERNED
Take Notice that the Plaintiffs have filed the above OS NO. 385 OF 2026 FOR SUIT FOR DECLARATION TO DECLARE PLAINTIFF AS LEGAL HEIR OF Late Madhyacharyula Sandilya. Case is posted on [illegible] 2026 for declaration. In case if any one has any objection may appear before the above Court at [illegible] A.M. On [illegible] 2026 in person or through the Counsel, otherwise the matter will be decided in your absence.
By Order of the Court
[illegible]
P. Rishitha
Surya [illegible]
ADVOCATES
PH NO [illegible]
[illegible] Apartments, Hill fort Road, Adarsh Nagar, Hyd-004.
Mobile No. [illegible]
Email: [illegible]

భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీగణపతి విగ్రహ పునర్ ప్రతిష్టా మహోత్సవం

హోమంలో పాల్గొన్న కృష్ణారావు, రవీంద్ర తదితరులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: శ్రీలక్ష్మీగణపతి విగ్రహ పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేద బ్రాహ్మణుల మంత్రాచరణ మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని శ్రీసాయినాథ్ మందిర్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు త్రయాహ్నిక దీక్ష పూర్వక శ్రీలక్ష్మీగణపతి యంత్ర విగ్రహ ప్రతిష్ట, లక్ష్మీగణపతి మూలమంత్ర హవనం, విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆవాహిత మండప దేవతారాధన స్థాపనం, లక్ష్మీగణపతి హోమం, మండప దేవత హోమం, రుద్రహోమం, జలాధివాస హోమం, ధాన్యావాసం, మంత్రపుష్పం, మండప దేవతారాధన హోమం, ధాన్యాధివాస హోమం, ఫల పుష్ప దూప శయ్యాదివాసం, రాజోపచారాలు, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ధర్మకర్త మండలి సభ్యుడు బండపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నామస్మరణం, పరోపకారం, దానం ఈ మూడింటితో జీవితాన్ని ముడి వేసుకున్నవారికి రోజు గంగా, యమునా, సరస్వతి నదులలో స్నానం చేసిన ఫలితం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గట్ల రవీంద్ర, ధర్మకర్త మండలి సభ్యుడు బండపల్లి కృష్ణారావు పల్లె దయాకర్‌రెడ్డి, నంది వీరారెడ్డి, ఈ.నాగేశ్వర్‌రావు, రమాసుదర్శన్‌రెడ్డి, రీతూ, సరళ, సుధ, సునీల, సత్తమ్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు తోడ్పడుతాయి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేమూరి విజయ్ కుమార్ , చిత్రంలో చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, ఎప్రిల్ 28, ప్రభాతవార్త: ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో తోడ్పడుతాయని ఓల్డ్ మాలక్ పేట తాళజాతివనం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెమురి విజయ్ కుమార్ పేర్కొన్నారు. తాళ జాతి వనంలో రమేష్ అగర్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి తమ వంతు సేవలు అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రవికుమార్, ఎజాజ్, చౌకి రాజు, నసిరుద్ధిన్, ముఖ్య ప్రాన్, డాక్టర్ సైయ్యద్ న్యామతుల్లా, సైయ్యద్ మాజారుద్ధిన్ హక్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి కాపాడాలి.. సూర్యనగర్ కాలనీ వాసులు

ఏసీపీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీ వాసులు

నాచారం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నాచారం సర్కిల్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ ప్రధాన రహదారి కబ్జా సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కాలనీ వాసులు కబ్జాకు గురైన రోడ్డును కాపాడాలని కోరుతూ సూర్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పి.సుమన్, కాలనీ వాసులు కసం దేవేందర్ రెడ్డి తధితరులు కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఏసీపి కృష్ణమూర్తికి ఫిర్యాదు చేశారు. సర్వే నెం.87,88,89,91,92లలో ఉన్న ఈ రోడ్డు 25 అడుగుల వెడల్పు ఉంటుందని, ఇటు సూర్యనగర్ వాసులు, అటు మల్లికార్జుననగర్ కాలనీ వాసులు ఎప్పటి నుంచో వాడుకుంటున్నారనిత తెలిపారు. మల్లికార్జున్ అనే వ్యక్తి తప్పుడు డాక్యూమెంట్లతో సదరు రోడ్డు స్థలంలో ఇంటి ని ర్మాణం కోసం ఎంఎంసీ నాచారం సర్కిల్ అధికారులకు దరఖాస్తు చేసి ఇంటి అనుమతి పొందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కబ్జా కారణంగా రోడ్డు మరింత చిన్నదిగా కావడంతో వర్షాకాలం సమ యంలో ఈ సమస్య మరింత తీవ్రమై చెత్త నీరు నిల్వ ఉండి దుర్వా సన వ్యాపిస్తూ ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాను తొలగించి రహదారిని శుభ్రపరచడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి ఒక్కరు జనగణన సమాచారం ఇవ్వాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జనగణనలో భాగంగా వివరాలు నమోదు చేసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి తన వివరాలు నమోదు చేశారు. ఈ మేరకు మంగళవారం సైనిక్‌పురిలో జరిగిన సమావేశంలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా తన వ్యక్తిగత వివరాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనగణన దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందించడం ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేయవచ్చని సూచించారు. ప్రతి పౌరుడు స్వచ్ఛందం గా ముందుకు వచ్చి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటి కమిషనర్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డులపై వామపక్ష నేతల ఆందోళన



బంకుల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష నేతలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతలపై ప్రభుత్వాలు ప్రజలను ఉరుకులు పరుగులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సిపిఎం నాయకులు ఆరోపించారు. కొరతను నివారించడంలో ప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ మంగళవారం బాలాపూర్ చౌరస్తాలో ఆ పార్టీ నేతలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇటీవల నుండి బంకుల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లకు సంబం ధించి నో స్టాక్ బోర్డులు కనిపించడం ప్రభుత్వాలకు సిగ్గు చేటని అన్నారు. కార్యరకమంలో నాయకులు గోరెంకల నర్సింహ, దాసరి బాబు, శేఖర్ యాదవ్, సుంకోజు యాదగిరి చారి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్‌లో ఎంపి ఈటల రాజేందర్ పర్యటన

బైరమల్ గూడ చెరువును పరిశీలిస్తున్న మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్

సైదాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : చంపాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. బైరమల్ గూడ చెరువు, ఎం.ఆర్.ఆర్ కాలనీ, చంపాపేట చౌరస్తా, మారుతి నగర్, సామ సరస్వతి నగర్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరమల్ గూడ మద్దెల చెరువు మురికి నీటి మయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దివంగత నాయకులు వంగ మధు సూధన్ రెడ్డి చేసిన ప్రయత్నాలతో డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడం, పైప్‌లైన్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో సమస్య తలెత్తుతుందన్నారు. చెరువులోకి మురుగు నీరు రాకుండా అదనపు పైప్‌లైన్ ఏర్పాటు చేసి కెపాసిటీ పెంచే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించే విషయంపై అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎం.ఆర్.ఆర్ కాలనీలో వరదనీటి సమస్య పరిష్కారానికి రూ.6 కోట్లతో బాక్స్ డ్రైన్ నిర్మాణం జరుగుతోందని, పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. యాదగిరి నగర్ కాలనీలో రూ.7 కోట్లతో చేపట్టిన వరద కాలువ పనులు దాదాపు 90శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ మరియు పైప్‌లైన్ వ్యవస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, శ్వేతా మధుకర్ రెడ్డి, నరసింహ గుప్తా, చింతల సురేందర్ యాదవ్, పవన్ కుమార్, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వంగా సిద్దాంత్ రెడ్డి, సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లేటెక్ సర్టిఫికేట్ కోర్సు విజయవంతం

నేరెడ్ మెట్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన లేటెక్ ఎసెన్షియల్స్ – క్రియేట్ డాక్యుమెంట్స్ విత్ ఈజ్' సర్టిఫికేట్ కోర్సు విజయవంతంగా ముగిసింది. జనవరి 2 నుండి 31 వరకు సాగిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఫిజిక్స్ విభాగాధ్యక్షురాలు డా. కదిరి హరిత సమర్థంగా నిర్వహించారు.కోర్సును పూర్తిచేసిన విద్యార్థులకు నిర్వహించిన ముగింపు సమావేశంలో సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో కేవలం సర్టిఫికేట్లు సరిపోవని, వాటి వెనుక ఉన్న నైపుణ్యాలే విజయానికి దారి చూపుతాయని పేర్కొన్నారు. లేటెక్ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ కోర్సు ద్వారా పొందిన జ్ఞానాన్ని తమ విద్యాభ్యాసం, ప్రాజెక్ట్ పనుల్లో వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింతగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.కోర్సు నిర్వహకురాలు డా. కదిరి హరిత మాట్లాడుతూ, లేటెక్ సాఫ్ట్‌వేర్ ద్వారా శాస్త్రీయ పత్రాలు, ప్రాజెక్ట్ నివేదికలు, పరిశోధన వ్యాసాలను ప్రామాణికంగా రూపొందించుకోవచ్చని వివరించారు. ఈ శిక్షణతో విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెరిగాయని, వారు చూపిన ఆసక్తి కార్యక్రమ విజయానికి దోహదపడిందని అన్నారు.కోర్సులో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, లేటెక్ ద్వారా ప్రొఫెషనల్ స్థాయి డాక్యుమెంట్లు తయారు చేసే నైపుణ్యం సాధించామని తెలిపారు. విద్యార్థుల్లో సాంకేతిక దృష్టిని పెంపొందించిన ఈ కార్యక్రమం కళాశాలలో నూతన అవకాశాలకు దారితీసినదిగా నిలిచింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. అడవి రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎస్. రాజేశ్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్ ఆధునిక సాంకేతిక నైపుణ్యాల ప్రాధాన్యతను వివరించారు. ప్రొ. తుడి వెంకట రెడ్డి, డా. యాదగిరి, డా. మల్లిక, డా. వినోద్ కుమార్, డా. అహల్య, పి. శైలజతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంక్షేమం కోసం కృషి : అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి

సమావేశంలో ప్రసంగిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, చోళ ఓం ప్రకాష్ యాదవ్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: పెన్షనర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమ కోసం కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి పేర్కొన్నారు. సలీంనగర్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ 12వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ,రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్, ప్రోటోకాల్ దయానంద్ గుప్తా హాజరయ్యారు.దివంగత సభ్యులకు నివాళిగా 2 నిమిషాల మౌనం పాటించి, జ్యోతి ప్రజ్వలన చేసి దివంగత డి.ఎస్. నకారా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధాన కార్యదర్శి చోళ ఓంప్రకాశ్ యాదవ్ వార్షిక నివేదికను సమర్పించారు.కోశాధికారి జి. ప్రసాదరావు 2025 సంవత్సర ఆడిట్ ఖాతాలను సమర్పించి సభ్యులకు పంపిణీ చేశారు. అదే విధంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా , ప్రముఖుల చేతుల మీదుగా టిఎస్‌జిపిఎ త్రైమాసిక పత్రిక – మార్చి 2026 సంచికను ఆవిష్కరించారు.అసోసియేషన్ అభివృద్ధికి రూ.99,999/ విరాళం అందించిన రిటైర్డ్ అధికారి బొక్కా భూపాల్ రెడ్డి ని సన్మానించారు. 50 ఏళ్ల వైవాహిక జీవితం పూర్తి చేసుకున్న మారంభరత్ రెడ్డి – శ్రీమతి నీరజ దంపతులు, దయానంద్ గుప్తా దంపతులను సన్మానించారు.75 ఏళ్లు పైబడిన సీనియర్ సభ్యులను, మరియు 50 ఏళ్ల వైవాహిక జీవితం పూర్తి చేసుకున్న దంపతులను సత్కరించారు.సమావేశంలో పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న అన్ని డియర్‌నెస్ రిలీఫ్ విడతలను వెంటనే విడుదల చేయాలని, పెన్షనర్ల కోసం 2వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి ప్రకటించాలని, పెన్షనర్లందరికీ ఆగస్టు/డిసెంబర్ 2026 నాటికి డిజిటల్ హెల్త్ కార్డులను అమలు చేయాలని, హైకోర్టు ఆదేశాల మేరకు మార్చి 2024 నుండి పెండింగ్‌లో ఉన్న రిటైరేల టర్మినల్ బెనిఫిట్స్‌ను 2026 జూన్ 10వ తేదీలోగా విడుదల చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో ద్వైమాసిక సమావేశాలు నిర్వహించాలని, పీజేఏసీ ఇచ్చే అన్ని నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని, ఐక్యతను బలోపేతం చేయడానికి నెలవారీ యూనిట్ సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చోళ ఓంప్రకాశ్ యాదవ్ , గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షుడు కె. మదన్‌మోహన్ రావు, కోశాధికారి జి. ప్రసాదరావు, కోశాధికారి, పిజెఎసి కోచైర్మన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్టకు సిద్ధం

హనుమాన్ ప్రతిష్ట కొరకు సమావేశమైన నిర్వహణ కమిటీ...

కుషాయిగూడ, ఏప్రిల్ 28,ప్రభాతవార్త : హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో, కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్మిస్తున్న 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణం తుది దశకు చేరుకుంది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి, స్వాతి నక్షత్ర సమూహూర్తంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ హనుమాన్ విగ్రహంతో పాటు మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి, వినాయక విగ్రహాల యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్ట నిర్వహించనున్నారు. 28 మంగళవారం సాయంత్రం దేవత మూర్తుల గ్రామోత్సవం ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. 29వ తేదీన ఉదయం, సాయంత్రం హోమాలు, దేవతామూర్తుల జలాధివాసం, 30వ తేదీ గురువారం ఉదయం, సాయంత్రం హోమాలు, ధాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాలను శ్రీ హంపి వీరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి, శ్రీ యోగానంద సరస్వతి స్వామి (అదిలాబాద్), శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, శ్రీ చిట్టి పెద్ది రామశర్మ గారి ఆధ్వర్యంలో వైదిక బ్రాహ్మణులు యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్టగా నిర్వహించనున్నారు. విగ్రహ విశేషాలు ఆకట్టుకుంటున్నాయి. 54 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ విగ్రహ కిరీటాన్ని రాజస్థాన్ జైపూర్ నుంచి తెప్పించిన జర్కాన్ రత్నంతో అలంకరించారు. స్వామివారి సహజ నేత్రాలను (మనిషి కళ్లలా కనిపించే విధంగా) తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చారు. హృదయ భాగంలో అయోధ్య బాల రాముని దివ్యమంగళ స్వరూపాన్ని ప్రతిష్టించారు. ఆలయ గర్భగుడిలో మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామితో పాటు నవహనుమాన్ మూర్తులను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ముఖద్వారం ఇరువైపులా ఒకవైపు శివపార్వతులు, మరోవైపు లక్ష్మీనారాయణ మూర్తులను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాల్లో హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాణ పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రతిష్ట పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని భక్తులను కోరారు.

ఐదు నెలలుగా జీతాలు లేవు... చేసిన సర్వేల పారితోషికం కూడా ఇవ్వలేదు

-ప్రత్యేక సమావేశంలో సబితారెడ్డికి సమస్యలు చెప్పుకున్న ఆర్‌పిలు

ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి



ఆర్‌పిల తరపున సమస్యలు వివరిస్తున్న మంజుల

సరూర్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: ఐదు నెలలుగా తమకు రావాల్సిన వేతనాలు అందడం లేదు.. సర్వేలు చేసినందుకు ఇవ్వాల్సిన పారితోషికం కూడా ఇప్పటి వరకు చెల్లించడం లేదని అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) రీసోర్స్ పర్సన్లు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తెచ్చారు. జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సర్కిల్ పరిధిలోని ఆర్‌పిల సమస్యలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన సబితా ఇంద్రారెడ్డికి పలువురు రీసోర్స్ పర్సన్లు తమ సమస్యలు వెల్లబోసుకొని న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ (ఎంసిపి) యాప్‌ను తరచూ మార్చడం వల్ల రుణాలను సకాలంలో అందించడంలో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అభయ హస్తం ద్వారా రావాల్సిన నిధులు సైతం ఆలస్యం అవడం వల్ల ప్రజలు తమపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని వారు సబితారెడ్డి దృష్టికి తెచ్చారు. పావలా వడ్డీ రుణాల పథకం పేరుకు మాత్రమే ఉందనీ గడచిన ఐదారు నెలల్లో మహిళలకు ఏమాత్రం రుణాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన వడ్డీ లేని రుణాలు కూడా అందడం లేదని వారు తెలిపారు. దీంతో ప్రజలు తమను నిలదీస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ నిధికి సంబంధించిన సమస్యలు కూడా చాలా ఉన్నాయని వారు వివరించారు. ఆర్‌పిలుగా పని చేస్తున్న తమకు క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వడం లేదనీ ఇప్పటికే ఐదు నెలలు అయ్యిందని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సర్వేలు చేయించుకొని పారితోషికాలు కూడా ఇవ్వలేదనీ ఐదు లక్షల రూపాయలు మంజూరైనా రూపాయి అందలేదని వారు వెల్లడించారు.

జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరింపజేస్తా: సబితా ఇంద్రారెడ్డి

ఆర్‌పిల సమస్యలు, అభయ హస్తం నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరింపజేస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆర్‌పిలకు హామీనిచ్చారు. వారి సమస్యలు విన్న అనంతరం ఆమె స్పందిస్తూ ఆర్‌పిలు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరిత గతిన పరిష్కారం కావడానికి సహకరిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆమె డిసి సమ్మయ్యను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య, డిపిఒ అశ్వినీ కుమారి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మయ్య, ఉమారాణి, రవికుమార్, ఆర్‌పిల యూనియన్ నాయకురాలు కందికంటి మంజులగౌడ్, పలువురు ఆర్‌పిలు, ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : పున్న

సమస్యలను పరిశీలిస్తున్న పున్న గణేష్‌నేత

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత పేర్కొన్నారు. శ్రీరామకృష్ణపురం డివిజన్ ఎస్బిఐ కాలనీలోని పలు సమస్యలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పున్న గణేష్‌నేత పరిశీలించారు. వీధిదీపాలు, సిసిరోడ్డు తదితర సమస్యలను కాలనీవాసులు గణేష్‌నేత దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన గణేష్‌నేత ఆయా సమస్యలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కనతాల బిక్షంరెడ్డి, జంగయ్య, ముషం శ్రీనివాస్,కిరణ్,రామ్మోహన్ రాజు, వంశీ పాల్గొన్నారు.

పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తాం

- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేఖ

కుషాయిగూడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పులుగు సురేఖ పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకురాలు గిరికబావి సేవలను గుర్తించి బిజెపి అధిష్టానం రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నియమిస్తూ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరు కాంతి కిరణ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రోజురోజుకు బలీయమైతుందని వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వచ్చి తీరుతుంది అన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయ విధంగా తాను కృషి చేస్తానన్నారు. క్రమశిక్షణతో నిబద్ధతతో పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు తనపై నమ్మకంతో కట్టబెట్టిన పదవి న్యాయం చేకూరుస్తానన్నారు.

వేసవిలో చలివేంద్రం ఏర్పాటు : పిఎంఆర్ రాజు

చలివేంద్రం ప్రారంభిస్తున్న పిఎంఆర్ రాజు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: మండు వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నాగోల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పోచంపల్లి రాజేందర్‌రెడ్డి(పిఎంఆర్ రాజు) పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ జైపూరికాలనీ ఎక్స్ రోడ్‌లో పోచంపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని బాటసారులకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ నాయకులు తూర్పాటి చిరంజీవి, శ్యామలయాదగిరి, శ్యామ్ సుందర్‌రెడ్డి, పగిడిమర్రి శంకర్, దుబాయ్ నర్సింగ్, యాదిలాల్, రాహుల్ పోతాని, భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ, వెంకట్‌రెడ్డి, అఖిల్, నాయకులు, పాల్గొన్నారు.

జిల్లెలగూడలో వైభవంగా శ్రీవారి బ్రహోత్సవాలు

భక్తులకు అన్నదానం చేస్తున్న ఇఒ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం జిల్లెలగూడలోని ప్రాచీన శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం విష్ణు సహస్ర పారాయణ పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ఇఒ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా చేసిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, గరుడ ముద్ద కార్యక్రమాలతో పాటు మహిళలచే విష్ణు సహస్ర పారాయణ పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దశావతరాల ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యమ్రంలో ఇఒ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరచారి పాల్గొన్నారు.

మహాకాళి దేవి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ పూజలు

రామంతాపూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని శ్రీ మహాకాళిదేవి విగ్రహ ప్రతిష్ట, ద్వార దేవతల యంత్ర విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం కలశ సన్నపనము, మంటప పూజ, చండీ హోమం, సాయంత్రం ద్యానాధివాసము, శయ్యది వాసము, హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ప్రతిష్ట ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. విగ్రహ ప్రతిష్టాపన మన సనాతన ధర్మాన్ని, సాంప్రదాయాలను కాపాడుతుందని, రాబోయే తరాలకు మన సంస్కృతిని అందిస్తుందని తెలిపారు. ఈనెల 29వ తేదిన ఉదయం మంటప అవాహిత దేవతా హోమము, కళాన్యాస హోమము, పీఠ పూజ, కళాన్యాస హోమం, గర్త సంస్కారం, స్వామి వార్లచే యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం గురువారి దివ్య భాష్యం, నేత్ర సమ్మేళనం, బలిహారణం, పూర్ణాహుతి, దేవిదర్శనం, అన్న సమారాధన, సాయంత్రం వేదాశ్వీరచనము, పండిత సన్మానం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, గుండె బిక్షపతి, దర్శనాల సుధాకర్, పూరే నాగేష్ గుప్తా, మామిళ్ల సుధాకర్, బొడ్డుపల్లి ఆనంద్, ముత్యాల నాగేష్, ఆలయ కమిటీ చైర్మన్ సుర్వి బీష్మ గౌడ్, కమిటి సభ్యులు సర్వ సత్తయ్య యాదవ్, రేవు కృష్ణయ్య, పాలకూర దాస్ గౌడ్, లింగాల నరేష్ గౌడ్, బుర్ర మహేందర్, భక్తులు పాల్గొన్నారు.

చందన చెరువు కట్టపై వీధి కుక్కల దత్తత్త కార్యక్రమం

వీధి కుక్కల దత్తత కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య

సరూర్‌నగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్–16 పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు వద్ద మంగళవారం వీధి కుక్కల దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. వెటర్నరీ ఆఫీసర్ రవిచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా హాజరైన సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అధికారులు మాట్లాడుతూ జంతు సంరక్షణ, సంక్షేమంపై ప్రజల్లో చైతన్యం పెంపొందిందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు వీధి కుక్కల దత్తతకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా కుక్క కాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిఇఇ అభినయ్‌కుమార్, ఎఎంఒహెచ్ ప్రవీణ్‌కుమార్‌ల తో పాటు పలువురు పాల్గొన్నారు.

మీర్‌పేట్ డివిజన్‌లో డిసి పర్యటన

బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ డివిజన్‌లో డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ కిందకు వచ్చే పలు కాలనీల్లో పాదయాత్రలు చేస్తూ పర్యటించి సమస్యలు, మౌళిక సదుపాయాలను పరిశీలించారు. ఈ మేరకు ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసున్నారు. అనంతరం ఆయన సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశనం చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం : జై నవీన్

హోమియోపతి ఆసుపత్రి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డా.లింగరాజు, కాలేరు జై నవీన్ తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : రామంతపూర్ ప్రధాన రహదారిలోని ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి సమీపంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కాలేరు సురేందర్, కాలేరు జై నవీన్, కాలేరు ప్రణతి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హోమియోపతి ఆసుపత్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లింగరాజు ముఖ్యఅతిదిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోపడుతాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు విధిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కాలేరు జైనవీన్ మాట్లాడుతూ హబ్సిగూడ డివిజన్‌లో ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంజయ్ జైన్ నరేందర్ రాజ్, బోసాని పవన్,లింగ నాయక్, రవి నాయక్, చందు నాయక్, శ్యామ్, మహేందర్ నాయక్, మహేందర్, జావిద్, సూరం శంకర్, చాంద్ పాషా, జహంగీర్, షేక్ అబు బాబా, షేక్ ఖదీర్, షేక్ కైసర్ అహ్మద్, శంకర్, సయ్యద్ పాష, మొహమ్మద్ అలీ, రమేష్, మహేందర్, కృష్ణ, నాని, గణేష్ నేత, సదానంద్, విక్కీ, బబ్లీ, అజయ్ కుమార్, టి.సుగుణ, డి.లక్ష్మి, మహ బూబ్, నళిని రెడ్డి, రాజ్యలక్ష్మి, సబిత, లాస్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

మూసివేసిన రేషన్‌షాపులు తెరిపించండి : పరమేశ్వర్‌రెడ్డి

జిల్లా కలెక్టర్ మనూ చౌదరికి వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో గతంలో మూసివేయబడిన రేషన్ షాపులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని కలిసి విన్న వించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు రేషన్ షాపులను మూసివేయబడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఉన్న పలు రేషన్ దుకాణాలు పని చేయకపోవడంతో వేలాది రేషన్ కార్డు లబ్ధిదారులు తీవ్ర కష్టాలు పడుతున్నారని తెలిపారు. పేదలు, రోజువారీ కూలీలు, వృద్ధులు, వికలాంగులు వంటి ఆర్థికంగా బలహీన వర్గాలపై రేషన్ షాపుల మూసివేత తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. రేషన్ షాపులు మూసివేయబడడంతో లబ్ధిదారులు అవసరమైన నిత్యావసర సరుకులు పొందడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఫలితంగా ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని కూడా దెబ్బ తీస్తోందన్నారు. మూసివేయబడిన రేషన్ షాపు లను తిరిగి ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆకిటి ఆగం రెడ్డి, పూజారి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.